**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :147 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 14 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


### రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు

# రిజర్వేషన్లు ఖరారు

పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ఉత్తర్వులు జారీ

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు గణనీయమైన ప్రాధాన్యత

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం

రాజకీయ పార్టీలలో మొదలైన జడ్పీ పీఠాల సమీకరణాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లా పరిషత్ (జడ్పీ) ఛైర్మన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌లది అత్యంత కీలకమైన పాత్ర. ఈ నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవుల రిజర్వేషన్ల ఖరారుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం పాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొత్తం 28 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 5 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) 3, వెనుకబడిన తరగతులకు (బీసీ) 6 స్థానాలు దక్కాయి. -

వివరాలు 2లో..



## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారీ కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

### చెన్నైకి తాగునీరు

# ఇవ్వండి

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి



**అమరావతి**

లతమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం



### 2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల

# రహదారి

- 'వాయుపుత్ర మార్గ్'ను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- బైపాస్ రోడ్డును వర్చువల్‌గా ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం.



**అమరావతి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప

వివరాలు 2లో..



## లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

### నిరుద్యోగులకు

# గుడ్ న్యూస్




- డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ సర్కారు
- ఆంధ్రప్రదేశ్‌లో 2,721 టీచర్ పోస్టులకు షార్ట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- సాధారణ పాఠశాలల్లో 2,111, ప్రత్యేక విద్యలో 350 పోస్టుల భర్తీకి ప్రకటన
- మూడు వారాల్లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ చేయనున్న విద్యాశాఖ
- డిసెంబర్ 2026లో ఉపాధ్యాయ నియామక పరీక్ష నిర్వహించే అవకాశం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. 2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ), స్కూల్ అసిస్టెంట్ (స్కూలు) కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో

వివరాలు 2లో..



## దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

# కోకో, కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమలతో స్థానికంగా ఉపాధి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.





యువత ఉద్యోగాలపైనే కాకుండా, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం పామాయిల్, కొబ్బరి, కోకో పంటలలో ఆధునిక సాగు పద్ధతులపై విజయరాయి ఉద్యాన పరిశోధన కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. కోకో, కొబ్బరి పంటల బోర్డులను ఈ ప్రాంతంలో పెట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం కేంద్రంలోని మంత్రులు, అధికారులతో మాట్లాడి ప్రయత్నిస్తానని ప్రకటించారు. పామాయిల్ పంటకు మంచి భవిష్యత్తు ఉందన్న ఎంపీ, పామాయిల్ పంటపై దిగుమతి సుంకం పెంచి, రైతులను ఆదుకునేందుకు గత ఏడాది తాను కేంద్రం మంత్రులతో, అధికారులతో మాట్లాడి ఒప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. దీనితో గత ఏడాది నుంచి మార్కెట్ లో ఆయిల్ పామ్ రైతులకు మంచి ధర లభిస్తోందని, ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని చెప్పారు.

రైతుల కుటుంబాల నుంచి పారిశ్రామికవేత్తలు తయారు కావాలని కోరారు. రైతుల కుటుంబాలలో చదువుకున్న యువత వేరే దేశాలకు వెళ్ళి ఉద్యోగాల కోసం ప్రయత్నించే బదులు తమ ప్రాంతాల్లోనే సొంతంగా పరిశ్రమలు పెట్టి ఇతరులకు ఉపాధి కల్పిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తన అభిమతం అని తెలిపారు. ఆఫ్రికా దేశాలలో పండే కోకో పంటను దిగుమతి చేసుకుని స్విట్జర్లాండ్, బ్రెజిల్ వంటి దేశాలు ప్రపంచమంతటికీ చాక్లెట్లను ఎగుమతి చేస్తున్నాయన్నారు. కోకో, కొబ్బరి వంటి ఉత్పత్తులతో చాక్లెట్స్ తయారీ వంటి పరిశ్రమలు ఏలూరు ప్రాంతంలో కూడా పెట్టేందుకు మంచి అవకాశం ఉందన్న ఎంపీ, ఈ అవకాశాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా పరిశోధనలపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. కోకో, కొబ్బరి, పామాయిల్ వంటి పంటలకు భీమా సౌకర్యం లేదనే విషయాన్ని, రైతులకు బ్యాంకుల నుంచి లోన్లు ఇచ్చే సమయంలో వయసు అడ్డంకిగా చూపుతున్నారనే విషయాన్ని సాగర్ అనే రైతు ఎంపీ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ధనుంజయరావు, ఉద్యాన పరిశోధనా కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన సుంకరపాలెం మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు






## అమలాపురం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా పార్టీలోకి ఆహ్వానం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు భారతీయ జనతా పార్టీలో చేరారు. మంగళవారం అమలాపురంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, జిల్లా ఇంచార్జి కారంకి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ తిల్లపూడి నాగేశ్వరరావుకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకులు పార్టీలో చేరడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు పార్టీలో చేరిన సందర్భంగా బీజేపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, కర్రి చిట్టిబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జి యాళ్ళ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు చీకరమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, అయినవిల్లి మండల అధ్యక్షుడు ఎనమల వెంకటరమణ, అంబాజీపేట మండలం అధ్యక్షులు కురస ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైకి తాగునీరు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

విజయ్‌కు, ఆయన వెంట వచ్చిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చెన్నై నగర తాగునీటి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింతగా సహకరించాలని సీఎం విజయ్ అభ్యర్థించారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా నదిలో జలాల లభ్యత గణనీయంగా తగ్గి, ఏపీలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, పొరుగు రాష్ట్ర దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటికే ఒప్పందం ప్రకారం చెన్నై నగరానికి 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ప్రాజెక్టులలో నీటి లభ్యత, అవసరాలను బేరీజు వేసుకుని, మరికొంత నీటిని విడుదల చేసే అంశాన్ని కచ్చితంగా పరిశీలిస్తామని ఆయన విజయ్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే గోదావరి–కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు ఆవశ్యకతను చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ బృహత్తర పథకం రెండు రాష్ట్రాలకే కాకుండా దేశానికే మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

**దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది:**

**సీఎం చంద్రబాబు**

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి–కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

## తాడేపల్లిగూడెంలో మున్సిపల్ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల, క్రీడాకారుల చిరకాల కోరిక అయిన మున్సిపల్ ఇండోర్ స్టేడియం ఎట్టకేలకు ప్రారంభమైంది. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, అయితే సరైన వసతులు లేక యువత ఇబ్బంది పడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు, క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్, యోగా వంటి క్రీడలు ఆడుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ, ఆర్డీవో ఎం సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు, కూటమి నాయకులు, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లావో ఎన్‌హెచ్–67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఈ రహదారి విస్తరణ పనులు సాకారం కావడం సంతోషకరమన్నారు.

ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉందని, ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం. అలాగే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.6.31 లక్షల వ్యయంతో మొత్తం 2.2 కిలోమీటర్ల పొడవునా నాలుగు రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టాం" –పవన్ కల్యాణ్,ఉప ముఖ్యమంత్రి

గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశామని పవన్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు మరికొన్ని పనులకు పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి

కేటగిరీలలో మరో 350 పోస్టులను, సొసైటీస్ కేటగిరీలో 260 పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పోస్టుల వారీగా ఖాళీలు, రిజర్వేషన్ల వివరాలు, ఇతర ముఖ్య సమాచారంతో కూడిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను మరో మూడు వారాల్లో విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రకటన వెలువడింది. పూర్తి నోటిఫికేషన్ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది.

## రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

-మొదటిపేజీ తరువాయి

మిగిలిన 14 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉంచారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, అన్ని కేటగిరీలలో కలిపి మొత్తం 14 స్థానాలను మహిళలకే కేటాయించడం విశేషం.

ఓఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలలో సందడి మొదలైంది. ఆయా జిల్లాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయనున్నారు.

జిల్లాల వారీగా రిజర్వేషన్ల పూర్తి వివరాలు:

ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు:
తిరుపతి -- ఎస్సీ మహిళ
గుంటూరు -- ఎస్సీ మహిళ
కోనసీమ -- ఎస్సీ మహిళ
ఎన్టీఆర్ -- ఎస్సీ
ప్రకాశం -- ఎస్సీ
పోలవరం -- ఎస్టీ మహిళ
అల్లూరి సీతారామరాజు -- ఎస్టీ
పార్వతీపురం మన్యం -- ఎస్టీ

**బీసీ కేటగిరీలు:**
అనకాపల్లి -- బీసీ మహిళ
శ్రీకాకుళం -- బీసీ మహిళ
విజయనగరం -- బీసీ మహిళ
విశాఖపట్నం -- బీసీ
అనంతపురం -- బీసీ
కర్నూలు -- బీసీ

**అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలు:**
మహిళలు: కృష్ణా, పల్నాడు, తూర్పుగోదావరి, బాపట్ల, కాకినాడ, చిత్తూరు, ఏలూరు.
జనరల్: నెల్లూరు, అన్నమయ్య, మార్కాపురం, నంద్యాల, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి, వైఎస్ఆర్ కడప.

## కూటమికి బీసీ నినాదం

**కాకినాడ:** ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కార్డు కూటమి

# కొత్తమ్మతల్లి కి పట్టు వస్త్రాలు సమర్పించిన కింజరాపు కుటుంబం

- అంగరంగ వైభవంగా అమ్మవారి 101వ వార్షిక జాతర మహోత్సవాలు ప్రారంభం.
- ప్రభుత్వం తరపున అమ్మవారి కి పట్టు వస్త్రాలు, సారె సమర్పించిన అచ్చేన్న కుటుంబ.
- మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక శోభ.
- వరుసగా మూడో ఏడాది రాష్ట్ర స్థాయి పండుగగా నిర్వహణ.



**కోటబొమ్మాళి, పెన్ సత్తా, అక్టోబరు 13:**శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి గ్రామ ఆరాధ్య దైవం కొత్తమ్మతల్లి అమ్మవారి 101 వ వార్షిక జాతర మహోత్సవాలు మంగళవారం భక్తి ప్రపత్తులు, సంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలతో కోటబొమ్మాళి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రాష్ట్ర స్థాయి పండుగగా వరుసగా మూడోసారి నిర్వహిస్తున్న ఈ జాతరను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణలు, పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.

ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాలు, సారె సమర్పణ.

జాతర మహోత్సవాల సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరి పై కొత్తమ్మ తల్లి అమ్మవారి కటాక్షం ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మంత్రులు ఆకాంక్షించారు.

**సంప్రదాయ బద్ధంగా స్వాగతం.. వేద మంత్రాలతో ఆశీర్వచనం:**

ఆలయానికి చేరుకున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులకు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రతినిధులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి జ్ఞాపికను అందించి మంత్రులను సత్కరించారు.

**రాష్ట్ర పండుగగా వరుసగా మూడో ఏడాది:**

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వరుసగా మూడోసారి కొత్తమ్మ తల్లి జాతరను రాష్ట్ర స్థాయి పండుగగా నిర్వహించడం విశేషం. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఉత్సవ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. రానున్న రెండు రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు ఎం. కృష్ణమూర్తి, ప్రత్యూష, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు, కొత్తమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గోవిందరావు, ఈఓలు గురునాథం, రాధాకృష్ణ, దేవాదాయ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యం కొణతాల.



జనసేన ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులకు కొణతాల దిశానిర్దేశం.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించేలా సమష్టి కృషి చేయాలని, కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ అత్యధిక స్థానాల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నియోజకవర్గానికి సంబందించి ఎన్నికల నిర్వహణ కమిటీ, సమన్వయ కర్తలు, నిర్వాహక దళ్ సభ్యులను ఏర్పాటు చేసిన నేపథ్యంలో, అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల నిర్వహణ పై కొణతాల రామకృష్ణ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జనసేన పార్టీ సంస్థాగత బలోపేతానికి, క్షేత్ర స్థాయిలో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవడానికి కీలకమని పేర్కొన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే స్పష్ట మైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. బలమైన అభ్యర్థుల ఎంపికే విజయానికి కీలకం అని పేర్కొంటూ, పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన అవకాశాలు కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పార్టీ అధిష్ఠానం సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.

అదే విధంగా, కూటమి పార్టీల నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, పరస్పర అవగాహనతో ఎన్నికల కార్యాచరణను రూపొందించాలని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, సమన్వయకర్తలు, నిర్వహణ దళ్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంత మైన ప్రణాళిక, సమన్వయం, బలమైన అభ్యర్థుల ఎంపికతో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కొణతాల రామకృష్ణ సూచించారు.

# సెట్టిపాలెంలో ఇంటి గ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ కు ఘనంగా శంకుస్థాపన.

- నర్సీపట్నాన్ని పరిశ్రమల హబ్ గా మారుస్తాం.
- శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు.

**నర్సీపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:** జిల్లా లోని మాకవరపాలెం మండలం, సెట్టిపాలెం గ్రామంలో నూతన కాఫీ పొడి శుద్ధి కర్మాగారం పనులకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం ఉదయం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్ గా తీర్చిదిద్దడమే తన సంకల్పమని స్పష్టం చేశారు. అరకులో లభ్యమయ్యే ఉత్పత్తులకు లండన్ ఎయిర్ పోర్ట్ వంటి చోట్ల ఎంతో ఆదరణ ఉన్నప్పటికీ మనం నిర్లక్ష్యం చేస్తున్నామని, ఇక్కడ శుద్ధి చేసిన కాఫీ పౌడర్ ను ప్రపంచ వ్యాప్తంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖపట్నం గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో 11.08 ఎకరాల విస్తీర్ణంలో, 16 కోట్లతో ఈ ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో కాఫీ క్యూరింగ్, రోస్టింగ్, బ్లెండింగ్ సదుపాయాలు ఉంటాయని, గంటకు 4 టన్నుల కాఫీ క్యూరింగ్, గంటకు 100 కిలో ల రోస్టెడ్, బ్లెండెడ్ కాఫీ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటుందని వివరించారు.

సంవత్సరానికి సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజలు, 100 మెట్రిక్ టన్నుల రోస్టెడ్ అండ్ బ్లెండెడ్ కాఫీ ఉత్పత్తి చేయాలనేది టార్గెట్ అని పేర్కొన్నారు. ఈ యూనిట్ ద్వారా గిరిజన రైతులు పండించే అరకు వ్యాలీ కాఫీ బ్రాండ్ మార్కెట్ ను దేశవిదేశాల్లో విస్తరించడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి 2027 నాటికి కార్యకలాపాలు ప్రారంభించాలన్నది లక్ష్యమన్నారు. ఈ కర్మాగారం ఏర్పాటులో సుమారు 600 మందికి మహిళలకు ఉపాధి



అవకాశాలు లభిస్తాయని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఇదే పరిశ్రమలో అవకాశం కల్పిస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. రవాణా సదుపాయాల మెరుగుదల కోసం రాచపల్లి నుంచి యలమంచిలి వరకు వంద అడుగుల రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని, దీనివల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయన్నారు. రాచపల్లిలో మరో పరిశ్రమ కోసం 426 ఎకరాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల నిమిత్తం మాకవరపాలెం మండలానికి 124 కోట్ల గ్రాంట్ ఇచ్చామని, నియోజకవర్గంలో సుమారు 575 కోట్లు ఖర్చు చేశామని ఆయన వివరించారు. ఎన్టీఆర్ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరిగిందని, పాడేరులో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు అప్పట్లోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన గిరిజన సహకార సంస్థ అధికారులకు, భూములు ఇచ్చిన రైతులకు, సంబంధిత శాఖల ప్రతినిధులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే అయ్యన్న పాత్రుడి ని గత ప్రభుత్వం అనేక కేసులతో ఇబ్బంది పెట్టిందని, కాఫీ కర్మాగారం ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు కు, స్థానికంగా స్థలంతో పాటు ఇతర సౌకర్యాలు సమకూర్చిన అయ్యన్న పాత్రుడి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ సహకారంతో గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పిస్తున్నామని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చంద్రబాబు కల్పించారని పేర్కొన్నారు. జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కర్మాగారం ఏర్పాటు వెనుక చాలా కృషి ఉందని, ఏజెన్సీ వాతావరణం అనుకూలించనందున మైదాన ప్రాంత మైన నర్సీపట్నంలో రవాణాకు అనుకూలంగా ఉంటుందని భావించి ఈ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ సకాలంలో కర్మాగారం పూర్తయ్యేలా జీసీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని, స్థానికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. జీసీసీ ఎండీ శోభిత మాట్లాడుతూ అరకు కాఫీ రాష్ట్రానికే గర్వకారణమని, మార్కెట్ అవకాశాలు మెరుగుపరచడానికి, కాఫీ ఉత్పత్తుల విలువను హెచ్చించడానికి ఈ కర్మాగారం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, ఏపీ స్టేట్ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, సెట్టిపాలెం మాజీ సర్పంచ్ అల్లు రామనాయుడు, నందకిషోర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ప్రజా సమస్యల వినతులు స్వీకరించిన కొణతాల.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** పట్టణం లోని జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే బండారు కృషితో సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు.

- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి లకు కృతజ్ఞతలు.



**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 13:**ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కృషితో ఆలమూరు మండలం లోని గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. నర్సిపూడి గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ లకు ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో నర్సిపూడి పరిసర గ్రామాల ప్రజలకు లో వోల్టేజి తదితర విద్యుత్ సమస్యలు తీరనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆపదలో ఉన్న అయ్యబాబు కు టీడీపీ నాయకుల ఆపన్నహస్తం.

- రూ. 4.80 లక్షల సమీకరణ
- ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా అందజేత.



**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 13:**రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమిత మైన ఆటో డ్రైవర్ సిరిపురపు అయ్యబాబు కుటుంబానికి వెన్నెలపాలెం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు రూ. 4.80 లక్షల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. వెన్నెలపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అయ్యబాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. విశాఖపట్నం లోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందినప్పటికీ, సంపూర్ణంగా కోలుకోలేక ప్రస్తుతం ఇంటికే పరిమిత మయ్యారు. కుటుంబ పోషణ కష్టంగా మారిన ఈ పరిస్థితిని గమనించిన వెన్నెలపాలెం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తోచినంత మొత్తాన్ని సమీకరించి రూ. 4.80 లక్షల ఆర్థిక చేయూతను సిద్ధం చేశారు. ఈ మేరకు ?మంగళవారం మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా సేకరించిన నగదు మొత్తాన్ని నేరుగా బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వెన్నెలపాలెం టీడీపీ శ్రేణులను అభినందించారు. భవిష్యత్తు లోనూ అయ్యబాబు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పయిల సన్యాసి రావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు పయిల వరలక్ష్మి, పయిల ప్రసాదు, వాసిరెడ్డి ఈశ్వర్రావు, భోజంకి నాయుడు, పయిల కనకరాజు, వెన్నెల ప్రసాద్ తదితర స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా హెలీ రైడ్ టూరిజం.

- భక్తులు, పర్యాటకులకు సరికొత్త అనుభూతి.
- మూడు రోజుల పాటు హెలీ రైడ్లు.
- హెలీ రైడ్ ని ప్రారంభించిన మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు.




**కోటబొమ్మాళి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** కొత్తమ్మతల్లి 101 వ వార్షిక జాతర మహోత్సవాల్లో హెలీ రైడ్ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెలీ రైడ్ టూరిజం సేవలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ హెలీ రైడ్లు భక్తులు, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా కోటబొమ్మాళి ప్రాంత పర్యాటక ఆకర్షణ మరింత పెరగడంతో పాటు, ప్రాంతీయ పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రులు పేర్కొన్నారు.

## నిబంధనల ఉల్లంఘన, టెండర్ శాతాల్లో అవకతవకలు.

- ఇద్దరు కాంట్రాక్టింగ్ ఏజెన్సీల పై బ్లాక్ లిస్ట్ వేటు.
- ఆర్ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, గోస్థాని కన్‌స్ట్రక్షన్స్ సంస్థల పై రెండేళ్ల పాటు నిషేధం.
- జీవీఎంసీకి చెల్లించాల్సిన డిపాజిట్లు జప్తు.. తక్షణమే అమల్లోకి ఆదేశాలు.
- టెండర్లలో పారదర్శకతకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదు.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:**జీవీఎంసీ పరిధిలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన టెండర్లలో నమోదైన టెండర్ శాతాల్లో వ్యత్యాసాలు, వాటి సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్న అవకతవకలను తీవ్రంగా పరిగణిస్తూ రెండు కాంట్రాక్టింగ్ ఏజెన్సీలను రెండేళ్లపాటు బ్లాక్‌లిస్ట్ చేస్తూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత ఉత్తర్వులు జారీ చేయడ మైనదని మంగళవారం తెలిపారు.

ఇంజనీరింగ్ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ, బిల్లుల ప్రాసెసింగ్ సమయంలో సంబంధిత ఇంజనీర్లు, డ్రాయింగ్ బ్రాంచ్ సిబ్బంది, కాంట్రాక్టింగ్ ఏజెన్సీల మధ్య టెండర్ శాతాల నమోదులో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. నిర్దేశించిన టెండర్ శాతాలతో టెండర్లు ఆమోదం పొందిన అనంతరం, లెటర్స్ ఆఫ్ యాక్సెప్టెన్స్ (ఎల్ఓఏ) జారీ చేసినప్పటికీ, అగ్రిమెంట్ల పై సంతకాలు చేసే సమయంలో సంబంధిత టెండర్ శాతాలను అభ్యంతరం తెలపకుండా అంగీకరించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. టెండర్ శాతాల సవరణకు సంబంధించి సంబంధిత శాఖ సిబ్బందితో కలిసి వ్యవహరించినట్లు గుర్తించిన నేపథ్యంలో, కాంట్రాక్టింగ్ ఏజెన్సీల పై కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ (క్లాస్--××), గోస్థాని కన్‌స్ట్రక్షన్స్ (క్లాస్--×××) సంస్థలను జీవీఎంసీ టెండర్లలో పాల్గొనకుండా రెండేళ్ల పాటు బ్లాక్‌లిస్ట్ చేస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత పనులకు సంబంధించి జీవీఎంసీ వద్ద పెండింగ్‌లో ఉన్న డిపాజిట్లను జప్తు చేయాలని, వాటిని తిరిగి చెల్లించరాదని కూడా ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, ప్రభుత్వ నిధుల సద్వినియోగం అత్యంత ముఖ్యమని జీవీఎంసీ స్పష్టం చేస్తోంది. ఇంజనీరింగ్ పనుల అమలులో నిబంధనలను ఉల్లంఘించడం, టెండర్ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని, బాధ్యుల పై నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా ప్రియాంక దండి?.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:**విద్యావంతురాలు, యువతి, కాంగ్రెస్ పార్టీకి విధేయురాలు విశాఖ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక దండి ని కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా నిలపాలని ఆమె అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్టానాని కోరుతున్నారు. ఆమె విశాఖ ప్రజలకు సుపరిచితురాలు, ఇప్పటికే అనేక పోరాటాలు చేసారు, స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో కూడ కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి కే జీ హెచ్ అభివృద్ధికి జేడీ ఫౌండేషన్ ద్వారా తన వంతు కృషి చేసారు. అనేక ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ప్రజల తరుపున పోరాటం చేసారు. ఆరిలోవలో డ్రగ్స్ అంతం కోసం పోరాడారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసారు. బలమైన కాపు సామజికవర్గానికి చెందిన నాయకురాలు, ఆమె సామాజిక వర్గంతో పాటు, పార్టీకి బలమైన బిసి, ఎస్ సీ, ఎస్ టీ, మైనారిటీతో పాటు యువత, విద్యావంతుల ఓటు బ్యాంక్ కూడ కలిసి వస్తుందని అధిష్టానానికి అభిమానులు తెలిపారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మంత్రి సవిత.





- 28 నెలల్లో 554 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ.
- రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి.
- పెనుకొండ లో రైతులకు 157 ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన మంత్రి సవిత.

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 13:** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పెనుకొండ లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెనుకొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల రైతులకు 157 ట్రాన్స్ ఫార్మర్లు అందచేశారు. ఇప్పటికే నాలుగు విడతల్లో 554 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశామని, మిగిలిన 184 మంది రైతులకు త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన రైతులందరికీ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పోల్ సెంటర్ల ప్రారంభంతో పాటు సబ్‌స్టేషన్లను కూడా ప్రారంభించామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, భవిష్యత్తు లోనూ పెంచబోమని స్పష్టం చేశారు. యూనిట్‌కు 13 పైసల భారాన్ని తగ్గించామని తెలిపారు. రైతులు విద్యుత్ ఖర్చులు తగ్గించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సౌర విద్యుత్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూర్యఘర్ పథకాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రూ.98 వేల వరకు సబ్సిడీతో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. రైతులు సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని కోరారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచం లోని 140 దేశాల పై ఉందని పేర్కొన్న మంత్రి. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేయాలని సూచించారు. పశుగ్రాసం కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇజ్రాయెల్ సాంకేతికతతో కూడిన స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ విధానాలను రైతులకు అందుబాటు లోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరాలు సైతం సరిగా అందించలేదని విమర్శించిన మంత్రి. ప్రస్తుత ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈలు చంద్రనాయక్, శివరాములు, ఏడీలు, ఏఈలు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే నియంత్రించాలి.



- ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం దుర్భరం.
- ముఖ్యమంత్రికి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని స్పీడ్ పోస్టు చేసిన ఐద్వా.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:**నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే నియంత్రించి, సామాన్య ప్రజల పై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి స్పీడ్ పోస్టు ద్వారా పంపించినట్లు ఐద్వా విశాఖ జిల్లా కార్యదర్శి వై. సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజు కూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, పప్పులు, చక్కెర, వంట నూనెలు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు తమ కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఉపాధి అవకాశాలు తగ్గడం, ఆదాయాలు పెరగకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ధరల పెరుగుదల మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. కుటుంబ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు పెరిగిన ధరల కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సత్యవతి తెలిపారు. కుటుంబానికి అవసర మైన ఆహార పదార్థాలను కొనుగోలు చేయడంతో పాటు పిల్లల చదువులు, వైద్యం, ఇతర నిత్యావసర ఖర్చులను భరించడం కష్టంగా మారిందని అన్నారు. తగిన ఆదాయం లేక అనేక కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని, ఈ పరిస్థితి పేద కుటుంబాల జీవన ప్రమాణాల పై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. మార్కెట్‌లో వస్తువుల ధరలు పెరగడానికి కారణమవుతున్న అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, దళారుల దోపిడీని అరికట్టాలని కోరారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు లభించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, రేషన్ షాపుల ద్వారా నాణ్య మైన బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని సత్యవతి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాలని కోరారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, ఆహార భద్రతను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల జీవనానికి సంబంధించిన ఇంత కీలక మైన సమస్య పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించాలని ఆమె కోరారు. ధరల నియంత్రణ కోసం ఐద్వా ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టి, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రాన్ని పంపించినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఐద్వా ప్రజల పక్షాన తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా విశాఖ జిల్లా కార్యదర్శి వై. సత్యవతి, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఛి. సుమిత్ర, ఆర్. విమల, కె. వేణు, వందన తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ ల కోసం 27 న ఉచిత మెగా వైద్య శిబిరం.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:** నగరంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యుల సంక్షేమం, ఆరోగ్య పరి రక్షణను దృష్టిలో ఉంచుకుని, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ ఆర్థిక సహకారంతో, నీ తోడు సొసైటీ సంయుక్త సహకారంతో విశాఖపట్నం సిటీ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, విశాఖపట్నం ఏఆర్ గ్రౌండ్స్‌లో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 250 మందికి పైగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్టులతో పాటు ఆరోగ్య మార్గదర్శకాలు, అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు. ఆరోగ్య పరి రక్షణ, వ్యాధుల ముందస్తు గుర్తింపు, అవసర మైన వైద్య పరీక్షలు, తగిన వైద్య



సలహాలు అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థకు, సహకరిస్తున్న 'నీ తోడు సొసైటీ' ప్రతినిధులకు విశాఖపట్నం సిటీ పోలీసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులందరూ ఈ మెగా వైద్య శిబిరానికి



హాజరై, ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని విశాఖపట్నం సిటీ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేటర్ల కమిటీ ఆత్మీయ సమావేశంలో పంచకర్ల.





* యుద్ధ ప్రాతిపదికన ఎన్నికలకు సిద్ధం కండి.
* కేటాయించిన అన్ని సీట్ల లోను నూరు శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధిద్దాం.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 13:** అసెంబ్లీ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేటర్ల కమిటీ ఆత్మీయ సమావేశం నిర్వహించిన విశాఖ పార్లమెంట్ ఆడ్ హాక్ సమన్వయ కమిటీ సభ్యులు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం యుద్ధ ప్రాతిపదికన జనసేన నాయకులు, కార్యకర్తలు, విశాఖ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల కో ఆర్డినేటర్స్ కమిటీ సభ్యులు, నియోజకవర్గం సమన్వయకర్తలు సిద్ధం కావాలని రమేష్ బాబు సూచించారు. మంగళవారం నగరంలో ఓ హోటల్ లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల కో ఆర్డినేటర్స్ కమిటీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికలకు ప్రజా బలంతో పాటు వనరులు కూడా ముఖ్యమని పిలుపునిచ్చారు. నోటిఫికేషన్ వచ్చిన నుండి కేవలం18 నుండి 20 రోజుల సమయం మాత్రమే ఉన్నందున అందరూ కార్యరంగం లోకి దిగడానికి సంసిద్ధులై ఉండాలన్నారు. రేపటి నుండి ఏదో సమయంలో నోటిఫికేషన్ వస్తుందని, ఆ తర్వాత ఇక విశ్రాంతి లేకుండా పయనించాలని సూచించారు. రాజధానిలో కూటమి నాయకుల సమావేశంలో సీట్లు పంపకం పై చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే అవి సానుకూలమవు తాయని వెల్లడించారు. ఇప్పటికే టిడిపి, బిజెపి నాయకులు జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ తో చర్చలు జరుపుతున్నారని త్వరలోనే మనమందరం ఊహించని విధంగానే సీట్ల సర్దుబాటు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో మనకు వచ్చే అన్ని సీట్ల లోను విజయం సాధించి నూరు శాతం స్ట్రైక్ రేటు కొడదామని జన శ్రేణులకు రమేష్ బాబు ఉద్బోధించారు. ఏదైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సర్దుకోవాలి తప్ప వీధిన పడొద్దని సూచించారు. మన పార్టీ విధానం అధ్యక్షుడు నిర్దేశం మేరకే పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు సమన్వయ కమిటీ సభ్యులు పంచకర్ల సందీప్, అంగా దుర్గా ప్రసాంతి, మైలపల్లి నాగలక్ష్మి, గాజువాక నియోజకవర్గం పార్లమెంట్ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు కోన తాతారావు, గాడసాల అప్పారావు, దల్లి గోవింద్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి దుంగ దేవన్ రాజు, బెహరా భాస్కర రావు, పీలా రామకృష్ణ, పెందుర్తి నియోజవర్గం నుండి జనార్ధన్ శ్రీకాంత్, గొన్న రమాదేవి, బలిరెడ్డి అప్పారావు, విశాఖ తూర్పు నియోజకవర్గ నుండి బొగిల శ్రీనివాస పట్నాయక్, పివి శివ ప్రసాద్, విశాఖ ఉత్తర నియోజవర్గం నుండి పసుపులేటి ఉషా కిరణ్, పెదిశెట్టి ఉషా శ్రీ, సంకు వెంకటేశ్వర రావు, విశాఖ దక్షిణ నియోజవర్గం నుండి కందుల నాగరాజు, కేవి సీతా రామరాజు, బివిస్ ఉమామహేశ్వర రావు, భీమిలి నియోజకవర్గ నుండి ఏడుమూడి నాగ సూర్య చంద్రరావు, నక్కా శ్రీధర్, అనకాపల్లి నుండి పీలా నాగ శ్రీను, తాడి శాంతి కుమారి, చెబోలు దుర్గా ప్రసాద్, ఎస్.కోట నియోజకవర్గం నుండి వబ్బిన సత్యనారాయణ, వబ్బిన గౌరి శ్రీ, గోరపల్లి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్లలో వార్షిక తనిఖీలు నిర్వహించిన ఐజీ గోపీనాథ్ జట్టి.







ఆపరేషన్ త్రిశూల్ పటిష్టంగా అమలు చేయాలి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట మైన భద్రతా ప్రణాళికలు.

40 కెమెరాలతో కూడిన అత్యాధునిక సీసీటీవీ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** వార్షిక తనిఖీలలో భాగంగా విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి అనకాపల్లి సబ్-డివిజన్ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయానికి విచ్చేసిన ఐజీ కి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్-డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహా రావు, సీఐ జి.అశోక్ కుమార్ మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించిన ఐజీ, పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సీసీటీవీ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను అనుసంధానించే 'సీసీటీవీ కమాండ్ కంట్రోల్ రూమ్'ను ఐజీ, ఎస్పీ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నిర్వహణలో సీసీటీవీ కెమెరాలు మూడో నేత్రంలా పనిచేస్తాయన్నారు. వ్యాపార సముదాయాలు, వీధులలో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై ఉన్నత స్థాయి సమీక్ష: సబ్-డివిజన్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఐజీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు: గత ఎన్నికల పరిస్థితులు, ప్రస్తుత క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలి.

శాంతి భద్రతల పరి రక్షణ: సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో పటిష్టమైన పోలీస్ పికెట్లు, బందోబస్తు ఏర్పాటు చేయాలి.

బైండోవర్ చర్యలు ఢ శాఖల సమన్వయం: శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పై తక్షణమే బైండోవర్ కేసులు నమోదు చేయాలి. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల అధికారులు మండల, డివిజన్ స్థాయిలలో సమన్వయ బృందాలుగా ఏర్పడి సంయుక్త తనిఖీలు చేపట్టాలి.

స్వేచ్ఛాయుత ఎన్నికలు: ఎన్నికలు ప్రశాంత, పారదర్శక వాతావరణంలో జరిగేలా పూర్తి సన్నద్ధతతో ఉండాలి.

ఆపరేషన్ త్రిశూల్: నేరాల అదుపునకు ఉద్దేశించిన 'ఆపరేషన్ త్రిశూల్'ను జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో దర్బార్ నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ కనబరుస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు జి.అశోక్ కుమార్, వెంకటనారాయణ, ప్రేమ కుమార్, అప్పలరాజు, కోటేశ్వర రావు, కృష్ణ, స్వామి నాయుడు, ఎస్సై జి.రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందపురం జంక్షన్ విస్తరణ పనులకు భూమి పూజ.





**ఆనందపురం, పెన్ సత్తా, అక్టోబర్ 13:** ట్రాఫిక్ సమస్యలకు నెలవుగా మారిన ఆనందపురం జంక్షన్ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రూ.81 లక్షలతో జంక్షన్ విస్తరణ పనులు చేపట్టామని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం కావడంతో ఆనందపురం జంక్షన్ పై ట్రాఫిక్ ఒత్తిడి బాగా పెరుగుతున్న నేపథ్యంలో జంక్షన్ విస్తరణ పనులు ప్రతిపాదించామని వెల్లడించారు. జంక్షన్ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్దేశించిన గడువులోగా విస్తరణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరు, అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, గాడు వెంకటప్పడు, బి.ఆర్.బి. నాయుడు, మీసాల సత్యనారాయణ, మహంతి శివాజీ, లొడగల వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, బలిరెడ్డి మల్లిఖార్జున రావు, బంకు రాజు, శ్రీను, బోయి రమాదేవి, గరే సదానంద, కాకర రమణ, మొల్లి లక్ష్మణ రావు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయంలో అభిషేకం, మన్యు హోమం.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా మంగళవారం నవరాత్రి సందర్భంగా ఆలయ మండపంలో మన్యు పాశుపతా అభిషేకం, మన్యు హోమంలో పాల్గొన్న ఘంటా రాఘవ లక్ష్మీ కృష్ణ దంపతులు, గ్రంధి గణేష్ లక్ష్మీ దంపతులు. అనంతరం భక్తులకు అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాస రావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో వీఎంఆర్‌డిఏ కీలకపాత్ర.

* రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం.
* జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.







**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** అనకాపల్లి నగర పరిధిలో వీఎంఆర్‌డిఏ అధ్వర్యంలో సుమారు రూ.10 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ప్రారంభోత్సవాలు జరిగాయి. అనకాపల్లి కొత్తూరు వద్ద వీఎంఆర్‌డిఏ రూ.5.40 కోట్ల తో అభివృద్ధి చేసిన తెలుగు తల్లి పార్కును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, గవర కార్పోరేషన్ చైర్మన్ ఎం సురేంద్ర, జేసీ సూర్యమన్ పటేల్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లు తెలుగు తల్లి పార్కు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డిఏ ఓ ఎస్ డి కృష్ణ నాయక్, సి ఈ వినయ్ కుమార్, ఎస్ ఈ రాంబాబు, డి ఎఫ్ ఓ రమణమూర్తి, ఎఫ్ఆర్ఓ శిరీష, ఈఈ రామరాజు, డి.ఈ. మురళీకృష్ణ , జోనల్ కార్యాలయ డి.సి.ఓ. జవహర్‌లాల్ నెహ్రూ , ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి తుంపాల వద్ద నూతనంగా రూ.4.40 కోట్ల తో నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గత రెండేళ్లలో వీఎంఆర్‌డిఏ ద్వారా సుమారు రూ.17 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరుపుకున్నామని, నిధులు మంజూరు చేసిన వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కు, అధికారులకు అభినందలు తెలిపారు. మరిన్ని నిధులు మంజూరు చేసి, అనకాపల్లి జిల్లా ను మరింత అభివృద్ధి లోకి తీసుకు తీర్చిదిద్దాలని కోరారు. కొత్తూరు వద్ద సుమారు రూ.5.40 కోట్లతో అత్యాధునిక హంగులతో అందరికి అవసర మైన సదుపాయాలతో పార్కును తీర్చిదిద్దటం జరిగిందన్నారు. అలానే తుంపాల వద్ద మధ్య తరగతి, పేదలు శుభ కార్యక్రమాలు జరిపేందుకు అవసర మైన సదుపాయాలతో అందరికి అందుబాటులో ఉండేలా కన్వెన్షన్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వీఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధిలో వీఎంఆర్‌డిఏ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పటానికి ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అదికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో రాష్ట్రంలో ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాయంలో ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో అన్ని నియోజకవర్గాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు భారీగా నిధులు కేటాయించటం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వీఎంఆర్‌డీఏ మూడు జిల్లాల పరిధి లోని అన్ని నియోజకవర్గాల్లో రహదారులు, కాలువలు, తాగునీరు, కల్వర్టులు, వీధి దీపాలు, కన్వెన్షన్ సెంటర్లు, పార్కులు, సామాజిక భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా లోని అనకాపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, చోడవరం, మాడుగుల వంటి నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం సుమారు రూ.120 కోట్ల వరకు కేటాయించటం జరిగిందన్నారు. అనకాపల్లిలో రావు గోపాలరావు ఆడిటోరియంను రూ.5.30 కోట్లతో అభివృద్ధి చేశామని, అదేవిధంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జోనల్ కార్యాలయాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చామన్నారు. అనకాపల్లి నగర పరిధి లోని ప్రజల కల సాకారం చేసేలా కొత్తూరు వద్ద సుమారు 5 ఎకరాల స్థలంలో సుమారు రూ.5.40 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన పార్కును అందుబాటు లోకి తీసుకువచ్చామని, మరో రూ.3 కోట్ల తో ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణంతో పాటు క్రీడలు, వ్యాయామం, వినోదం, విశ్రాంతి సౌకర్యాలను అందుబాటు లోకి తీసుకువస్తామన్నారు. ఇక్కడ అదనంగా లాన్ టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ రింక్, పికిల్‌బాల్ కోర్టు, ఓపెన్ ఎయిర్ థియేటర్, బాక్స్ క్రికెట్ టర్ఫ్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్, వెయిట్ లిఫ్టింగ్ బ్లాక్ వంటి నిర్మాణాలకు ప్రతిపాదనలు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా అన్ని నియోజకవర్గాల్లో మద్య తరగతి వర్గాలకు అనుగుణంగా ఉండేలా కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలను చేపట్టేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని. ఇందులో భాగంగానే తుంపాల వద్ద రూ.4.50 కోట్లతో కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించి అందుబాటు లోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్వహణ వీఎంఆర్‌డీఏ పర్యవేక్షిస్తుందని, బుకింగ్ సదుపాయం కోసం ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువస్తామన్నారు. ప్రజలకు అవసరమైన పార్కు, కన్వెన్షన్ సెంటర్‌లను ఒకే రోజు ప్రారంభించు కోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఫ్లై యాష్ లారీలతో బూడిదమయంగా మారుతున్న గ్రామాలు వియ్యపు చిన్నా.

- అధిక లోడ్లు, అతివేగంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.
- దుమ్ము, ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గ్రామస్తులు.
- అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి చిన్నా డిమాండ్.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 13:** పరవాడ మండలం లోని సినిమా హాల్ జంక్షన్ నుండి, బొట్టవానిపాలెం గ్రామం వరకు ఉన్న ప్రధాన రహదారి పై ఫ్లై యాష్ (బూడిద) రవాణా చేస్తున్న లారీల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా ఆవేదన వ్యక్తం చేసారు. నిత్యం ఈ మార్గంలో ఫ్లై యాష్‌ను పరిమితికి మించి లోడ్ చేసుకుని లారీలు అధిక వేగంతో ప్రయాణిస్తుండటంతో రహదారుల పై పెద్ద ఎత్తున బూడిద పేరుకుపోతోందన్నారు. వాహనాలు ప్రయాణించే సమయంలో విపరీతంగా దుమ్ము, ధూళి ఎగసిపడుతుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారున్నారు. ముఖ్యంగా రహదారి పరిసర గ్రామాల్లోని ఇళ్లు, చెట్లు, పరిసర ప్రాంతాలు బూడిదతో నిండిపోతున్నాయని, దీంతో గ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. దీని పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని వియ్యపు చిన్నా పత్రికా ముఖముగా ఎన్టీపీసీ, హిందూజా కంపెనీలకు, పోలీస్ సిబ్బంది కి, రెవిన్యూ కి తెలియ చేయడం జరిగింది. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన పడే అవకాశం ఉందని వియ్యపు చిన్నా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా అధిక లోడుతో అతివేగంగా ప్రయాణిస్తున్న లారీల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

ఫ్లై యాష్ రవాణా చేసే లారీలు తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లతో పూర్తిగా కప్పి రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని, ఓవర్ లోడింగ్, అతివేగాన్ని నియంత్రించాలని చిన్నా కోరుతున్నారు. అలాగే రహదారుల పై పేరుకుపోయిన బూడిదను తొలగించి, దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటి కైనా రెవెన్యూ, రవాణా, పోలీస్, కాలుష్య నియంత్రణ శాఖల అధికారులు సమన్వయంతో స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీల పై కఠిన చర్యలు తీసుకోవాలని వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు)డిమాండ్ చేస్తున్నారు.



ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని వియ్యపు చిన్నా కోరుతున్నారు.

# ధనలక్ష్మి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం అమ్మవారు ధనలక్ష్మి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వెండి రథం పై ఊరేగింపు నిర్వహించారు. చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ నిర్వహించారు. ఎమ్మెస్ రామారావు సుందరకాండ పారాయణం కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వుప్పల రవిరామ్ జవహర్, కార్యదర్శి, శ్రీధరాల సోమరాజు, కోశాధికారి కడిమిశెట్టి అచ్యుత రామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి వివిఎస్ మాణిక్యం, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా అలంకరణలో దుర్గా దేవి.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:**ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు లో కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ మంగళవారం అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమం ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు కే హరినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి నిత్య పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ శాశ్వత చైర్మన్ కాంట్రాల నాయుడు అండ్ బ్రదర్స్ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ కొలతల మురళీకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి కమిటీ, గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధనలక్ష్మి దేవిగా కామాక్షి దేవి అమ్మవారు.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:** నిదానం దొడ్డి లో వేంచేసియున్న కామాక్షి దేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు భక్తులకు ధనలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలులో కామాక్షమ్మ మాల ధార భక్తులు, ధ్యాన గణపతి ఈవెంట్ ఫర్ ఆధ్వర్యంలో లైవ్ ఆర్కెస్ట్రా మిమిక్రీ భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పొన్నాడ వెంకట సత్యనరసింహ ఆచారి (పెదబాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెదురుపాటి సుందరయ్య (బాబి), పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంది యార్లగడ్డ.

- 67 మంది లబ్ధిదారులకు రూ.60.21 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.
- బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాసరపు చిన్నికి రూ.6 లక్షల సాయం అందేలా చర్యలు.
- మేడేపల్లి జ్యోతి ఎముక మజ్జ మార్పిడి చికిత్సకు రూ.10 లక్షల సాయం కోసం ఎమ్మెల్యే చొరవ.
- నియోజకవర్గంలో రూ.1.265 కోట్లతో ఏడు రహదారుల నిర్మాణంకు శంకుస్థాపన.







**గన్నవరం, పెన్ సత్తా, అక్టోబర్ 13**: ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఈ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలసి ఆయన పంపిణీ చేశారు. ఇతర నియోజకవర్గానికి చెందిన మరో లబ్ధిదారునికి రూ.53,600 మంజూరైంది. మొత్తంగా 67 మందికి రూ.60.21 లక్షల మేర ఆర్థిక సాయం అందింది. కోదాడ వద్ద బస్సు ప్రమాదం లో చనిపోయిన ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన యాసరపు చిన్నికి రూ.6 లక్షల ఆర్థిక సాయం అందేలా యార్లగడ్డ వెంకట్రావు కృషి చేశారు. అదే మండలానికి చెందిన మేడేపల్లి జ్యోతికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స కోసం రూ.10 లక్షల సాయం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు . పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కారణంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అర్హులకు ప్రభుత్వ సాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) ప్రాంగణంలో అంతర్గత బీటీ రహదారుల నిర్మాణంతో పాటు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో సీసీ, బీటీ రహదారుల నిర్మాణ పనులకు యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. మొత్తం ఏడు పనులకు రూ.1.26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇందులో గన్నవరం సీహెచ్‌సీ ప్రాంగణంలోని అంతర్గత బీటీ రహదారులకు వి.బి.-జీ రామ్-జీ నిధుల నుంచి రూ.60 లక్షలు కేటాయించారు. గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలో ముసునూరి సుబ్బారావు ఇంటి స్థలం నుంచి గుడిసె రామారావు ఇంటి వరకు 50 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.4 లక్షలు, మస్తాన్ ఇంటి నుంచి కొలిపాక సీతారామయ్య ఇంటి వరకు 70 మీటర్ల రహదారికి రూ.6 లక్షలు కేటాయించారు. కొత్తగూడెం గ్రామ పరిధిలోని మెట్లపల్లి కొత్త కాలనీలో 130 మీటర్ల అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఉంగుటూరు మండలం తుట్టగుంట గ్రామపంచాయతీ రోడ్డు నుంచి గ్రామం వరకు కిలోమీటరు పొడవున బీటీ రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని నారాయణపురం పరిధిలో 280 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.18 లక్షలు, మల్లవల్లి గ్రామంలోని కొత్త మల్లవల్లి పరిధిలో 60 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.3.50 లక్షలు కేటాయించారు. గ్రామాల్లో రహదారి సదుపాయాలను మెరుగుపరచి ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రేక్షకులును ఆకట్టుకున్న నాటకం పోటీలు.





**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 13:**దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక గవరపాలెం శతకం పట్టు కనకదుర్గమ్మ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రి రమేష్ కళ్యాణ వేదిక పై ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక ఉత్సవాలు మంగళవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్కి ) జ్యోతి ప్రజ్వలన చేసి నాటికి పోటీలను ప్రారంభించారు. అనంతరం హర్ష క్రియేషన్స్ విజయవాడ వారి ఆర్మిలి నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది, రచించిన కే వి సత్యనారాయణ, దర్శకత్వం కత్తి శ్యాంప్రసాద్, స్థానిక గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రీ రమేష్ కళా నిలయంలో ప్రదర్శించబడిన, మల్లేశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ వారి అనైతికం నాటిక, రచన యేపూరి శ్రీనివాస్, దర్శకత్వం పరమాత్ముని శివరామ్, ఈ నాటకంలు ప్రేక్షకులలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాటకోత్సవాలకు ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వర్తకులు కర్రీ సన్యాసినాయుడు, కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్ కాంద్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా బిజెపి అధ్యక్షుడు పరమేశ్వర రావు, నాటక పర్యవేక్షకుడు మాజీ కౌన్సిలర్ కేఎం నాయుడు, రంగస్థలం కళాకారుడు మళ్ల సూరిబాబు, విల్లూరి సత్యనారాయణ, బోద్దేర రామ సత్యనారాయణ, పివి సత్యనారాయణ, సోదర సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామం తాణాం లో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహణ.

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సూచన.



**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 13:** పోలీస్ స్టేషన్ పరిధి లోని అతి సమస్యాత్మక గ్రామ మైన తాణాం లో నిన్న రాత్రి పరవాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కరరావు ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని, పోలీసుల సూచనలను పాటించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రశాంత మైన ఎన్నికల నిర్వహణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి వారి సమస్యలు, అభ్యంతరాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం, గ్రామంలో నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న చర్యల పై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పయిల జగన్నాధరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసీ పి.ఎస్. రాజు, ఇతర రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో రూ. 70 కోట్లతో నైపుణ్య, సమాజ అభివృద్ధి కేంద్రం.

ఏపీఎస్ఎస్డిసి -- ఏఎంఎన్ఎస్ ఇండియా ఒప్పందం.

**విజయవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 13:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో సమగ్ర 'నైపుణ్య, సమాజ అభివృద్ధి కేంద్రం' ఏర్పాటు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డిసి), ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా) పరస్పర అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇస్తూ, ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ఒప్పందం (లెటర్ ఆఫ్ ఇంటెంట్ - లోఐ) కుదిరింది. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసర మైన మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణం, పరికరాల కోసం సుమారు రూ. 70 కోట్ల మూలధన పెట్టుబడిని, అలాగే నిర్వహణ నిమిత్తం సంవత్సరానికి సుమారు రూ. 10 కోట్లను ఏఎంఎన్ఎస్ ఇండియా వెచ్చించనుంది. స్థానిక యువతకు వృత్తి విద్యా శిక్షణ, గుర్తింపు పొందిన ధృవపత్రాల అందజేత, ఉపాధి అవకాశాల కల్పన చేపడతారు. యువతతో పాటు స్థానిక మహిళలు, రైతులు, మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు అవసరమైన కార్యక్రమాలను ప్రభుత్వ పథకాల సమన్వయంతో నిర్వహిస్తారు. ఏపీఎస్ఎస్డిసి శిక్షణా కార్యక్రమాలు, లబ్ధిదారుల గుర్తింపు, ధృవీకరణ పర్యవేక్షణ బాధ్యతలను చూస్తుండగా, ఏఎంఎన్ఎస్ ఇండియా ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, కేంద్ర నిర్వహణ బాధ్యతలను చేపడుతుంది. ఈ లేఖపై ఏపీఎస్ఎస్డిసి మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ జి. గణేష్ కుమార్, ఏఎంఎన్ఎస్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అశుతోష్ తెలాంగ్ సంతకాలు చేశారు. ఈ కేంద్రం పరిశ్రమ అవసరాలకు తగ్గ శిక్షణ ఇవ్వడమే కాకుండా, నక్కపల్లి ప్రాంతంలో సమగ్ర సమాజాభివృద్ధికి దోహదపడుతుంది అని ఏపీఎస్ఎస్డిసి మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఏపీఎస్ఎస్డిసి తో భాగస్వామ్యం ద్వారా స్థానిక యువతకు నైపుణ్యాలు అందించి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని ఏఎంఎన్ఎస్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అశుతోష్ తెలాంగ్ తెలిపారు. ప్రభుత్వ ఆమోదాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) ఖరారు అనంతరం త్వరలోనే తుది అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుని పనులు ప్రారంభించనున్నారు.

## మెడికేర్ ఫార్మాలో సంయుక్త తనిఖీలు..
## గడువు ముగిసిన 700 ఇంజెక్షన్ల గుర్తింపు



**అక్కయ్యపాలెం, పెన్ సత్తా, అక్టోబర్ 13:**విశాఖపట్నం నగరంలోని అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డులో ఉన్న మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ హోల్‌సేల్ మందుల దుకాణంలో మంగళవారం ఆపరేషన్ గరుడలో భాగంగా డ్రగ్స్ కంట్రోల్ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), ఈగల్ బృందాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా గడువు ముగిసిన 700 ఇంజెక్షన్ల ఆంప్యూల్స్‌ను గుర్తించడంతో పాటు, ఎన్‌డీపీఎస్ మందుల స్టాక్ రిజిస్టర్‌లో నమోదు లోపాలను గుర్తించారు. తనిఖీల్లో జూన్ 2025లోనే గడువు ముగిసిన రుమార్ఫ్ ఇంజెక్షన్లు 170 ఆంప్యూల్స్, ఫిబ్రవరి 2020లో గడువు ముగిసిన ఫెంట్ ఇంజెక్షన్లు 530 ఆంప్యూల్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని ఎందుకు ఇంతకాలం తొలగించలేదో వివరణ ఇవ్వాలని దుకాణం లైసెన్సుదారుడిని ఆదేశించారు.
అలాగే అక్టోబర్ 3, 7 తేదీల్లో జారీ చేసిన రెండు ఇన్వాయిస్‌లకు సంబంధించిన ఎన్‌డీపీఎస్ మందుల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయలేదని గుర్తించారు.
ఈ తనిఖీల్లో ఈగల్ రీజినల్ ఆఫీసర్, అదనపు ఎస్పీ చి. శ్రీనివాసరావు, ఈగల్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ టి. కల్యాణి, ఎన్‌సీబీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ బాబు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వి. అభిప్రియ పాల్గొన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా లేదా అవసరానికి మించి ఎన్‌ఆర్‌ఎక్స్ మందులను విక్రయించడం చట్టవిరుద్ధమని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలకు పాల్పడే దుకాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికల ఓటమి భయంతోనే
## జగన్‌పై చంద్రబాబు సరికొత్త కుట్రలు



**తాడేపల్లి: పెన్ సత్తా, అక్టోబర్ 13:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న తీవ్ర ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే అత్యంత ప్రజాదరణ కలిగిన వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు నాయుడు కుట్రలు పన్నుతున్నారని పార్టీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు ధ్వజమెత్తారు. రాజకీయంగా పరిస్థితి బాగా లేనప్పుడల్లా కుట్రలే బాబు నైజమని ఆయన వెల్లడించారు. చంద్రబాబునాయుడు కుట్ర సిద్ధాంతాల ప్రధాన సూత్రధారి అని ధ్వజమెత్తారు. తన బహిరంగ సభలకు జనం రాక, ఇచ్చిన సూపర్ సిక్స్ సహా ఏ ఒక్క ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చలేక ప్రజల్లో పూర్తిగా చులకనైన బాబు.. ప్రజా సమస్యలపై నిలదీస్తున్న జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేక, హైదరాబాద్ ఈడీని అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు తెర తీశారని తేల్చి చెప్పారు. జగన్ పేరు జపించకుండా చంద్రబాబుకు నిద్ర కూడా పట్టడం లేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జూపూడి ప్రభాకర్‌రావు ఆక్షేపించారు.
ప్రెస్‌మీట్‌లో జూపూడి ప్రభాకర్‌రావు ఇంకా ఏం మాట్లాడారంటే..:
వైయస్ఆర్‌సీపీని అడ్డుకునేందుకే ఈ దొంగ దారులు:
రాబోయే పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని చిత్తు చేసేందుకు వైఎస్ జగన్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారని, అది చూసి చంద్రబాబు వణికిపోతున్నారు. జగన్ ఏపీలో ఉంటే కూటమికి పుట్టగతులు ఉండవనే భయంతోనే.. 14 ఏళ్ల క్రితం కాంగ్రెస్, టీడీపీ కలిసి వేయించిన తప్పుడు కేసులను తెరపైకి తెచ్చి, ప్రతిరోజూ హైదరాబాద్ కోర్టుకు పిలిపించాలంటూ ఈడీ ద్వారా పిటిషన్లు వేయిస్తున్నారు.
చంద్రబాబు జేబు సంస్థగా ఈడీ మారిందా?:
హైదరాబాద్ ఈడీ చంద్రబాబు జేబు సంస్థలా, ఆయన చేతిలో తోలుబొమ్మలా మారింది. న్యూట్రల్‌గా ఉండాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థ రాజకీయ ప్రలోభాలకు తలొగ్గడం సిగ్గుచేటు. సీబీఐ తుది తీర్పు ఇచ్చేంత వరకు ఈడీ హద్దుల్లో ఉండాలని గతంలో జస్టిస్ భుయాన్ స్పష్టంగా తీర్పునిచ్చారు. ఇప్పటికే సుప్రీంకోర్టు కూడా రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ మొట్టికాయలు వేసింది. అయినా కూడా నిబంధనలకు విరుద్ధంగా ఈడీ అత్యుత్సాహం ప్రదర్శిస్తోంది. అవినాష్ రెడ్డికి నోటీసులు ఇచ్చే ముందే ఎల్లో మీడియాలో వార్తలు ఎలా వస్తున్నాయి? చంద్రబాబుతో అధికారులు కుమ్మక్కై ఆడుతున్న నాటకం కాదా ఇది?.
స్కిల్ స్కామ్ కేసుల్లో చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదు?:
సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో రూ.241 కోట్ల నిధులు దారి మళ్లిన వ్యవహారంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఈడీ.. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఎందుకు ముట్టుకోలేదు? బాబుపై ఉన్న వేల కోట్ల అవినీతి కేసులను అధికారంలోకి రాగానే మూసేస్తుంటే ఈడీ ఎందుకు అడ్డు చెప్పలేదు? గతంలో వైఎస్ జగన్‌ను వేధించిన సీబీఐ అధికారి బొల్లేని శ్రీనివాసగాంధీ అవినీతిపరుడిగా తేలి ఈడీ చేతిలోనే బుక్కయ్యాడు. వ్యవస్థల్లో తమ మనుషులను పెట్టుకున్న చంద్రబాబు ఇలా దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారని జూపూడి ప్రభాకర్‌రావు ఆక్షేపించారు.

# చిక్కవరం చిన్నారుల మృతికి కారకుల పై కఠిన చర్యలు తీసుకోవాలి యార్లగడ్డ.





- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం చెక్కులు అందజేత.
- బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ.
- అక్రమ మట్టి తవ్వకాలతో ఏర్పడిన లోతైన గుంతలే ప్రమాదానికి కారణం.
- చిన్నారుల మృతి పై ఆధారాలున్నా చర్యలు తీసుకోకపోవడం బాధాకరం.
- అక్రమ తవ్వకాలకు బాధ్యులను గుర్తించి అరెస్టు చేయాలి.
- బాధిత కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం, స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకున్నా యార్లగడ్డ.
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు.
- రాజకీయాలకంటే మానవత్వమే ముఖ్యం యార్లగడ్డ వెంకట్రావు.

**గన్నవరం, పెన్ సత్తా, అక్టోబర్ 13:** చెరువులో అక్రమ తవ్వకాల కారణంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనకు కారకు లైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన దుప్పుల వినయ్ కుమార్ (14), బిళ్ల మోహన్ సాయి (15), ముచ్చ వెంకట జోసెఫ్ (15) కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షల చొప్పున పరిహారం చెక్కులను మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ చిక్కవరం గ్రామంలో మార్చి 3 న జరిగిన ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడం వల్ల ఏర్పడిన లోతైన గుంతల్లో పడి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. డబ్బు సంపాదించాలనే దురాశతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పనులకు పాల్పడటం క్షమించరాని నేరమన్నారు. అక్రమ తవ్వకాల వల్ల అమాయకుల ప్రాణాలు పోతే, అందుకు బాధ్యు లైన వారు శిక్షకు గురికావాల్సిందేనని స్పష్టం చేశారు. మనుషుల ప్రాణాలను పణంగా పెట్టి సంపాదించే డబ్బు నీచమైనదని, ఇలాంటి ఘటనలకు కారణ మైన వారిని గుర్తించి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులో ఒకేచోట 15 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వడం వల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కాలువలు, నదుల్లో ప్రమాదవశాత్తూ జరిగే ఘటనలకు, అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతల్లో పడి చిన్నారులు ప్రాణాలు కోల్పోవడానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఇలాంటి ప్రమాదాలను సాధారణ ఘటనలుగా పరిగణించకూడదని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా వ్యవహరించిన వారి పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలోనూ చెరువుల్లో పడి పలువురు చిన్నారులు మృతి చెందారని, చిక్కవరం ఘటనతో కలిపి ఇలాంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన పిల్లల సంఖ్య 54 కు చేరినట్లు తెలిపారు. ఈ ఘటనలు సమాజాన్ని ఆలోచింపజేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నారులు విద్యార్థులు కావడంతో పరిహారం మంజూరు విషయంలో ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు యార్లగడ్డ తెలిపారు. సాధారణంగా కుటుంబానికి ఆదాయం సంపాదించే వ్యక్తి మృతి చెందినప్పుడు పరిహారం ఇచ్చే నిబంధనలు ఉన్నాయని, చిన్నారుల విషయంలో అలాంటి నిబంధనలు వర్తించవని అధికారులు తెలిపినట్లు వివరించారు. అయినప్పటికీ బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరగా, ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేశారని చెప్పారు. ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. తమ పిల్లల మృతికి కారణ మైన వారి పై చర్యలు తీసుకున్న తర్వాతే పరిహారం స్వీకరిస్తామని బాధిత కుటుంబాలు గతంలో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కుల గడువు మూడు నెలలు మాత్రమే ఉండటంతో, ఆ గడువు ముగిసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో మళ్లీ సంప్రదించి కొత్త చెక్కులు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు పరిహారంతో పాటు ఇళ్ల నిర్మాణానికి కూడా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఒక కుటుంబానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.2.50 లక్షలతో ఇల్లు మంజూరైందన్నారు. మరో కుటుంబానికి ఎస్సీ కాలనీలో స్థలం కేటాయించినట్లు చెప్పారు. మూడో కుటుంబానికి కూడా స్థలం కేటాయించాలని స్థానిక తహసీల్దారును ఆదేశించినట్లు వివరించారు. స్థలాలు పొందిన కుటుంబాలకు గృహ నిర్మాణ పథకం కింద రూ.2.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాల్లో ఒక మహిళ గతంలో జరిగిన మరో ప్రమాదంలో తన కుమారుడిని కోల్పోయిందని, కుటుంబానికి ఆసరా లేకపోవడంతో కుమార్తె చదువును కూడా కొనసాగించ లేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం, సమాజం అండగా నిలవాలని అన్నారు. చిక్కవరం చెరువులో అక్రమ తవ్వకాలకు సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ, బాధ్యుల పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయకపోవడం బాధాకరమని యార్లగడ్డ అన్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరనున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో చెరువులో ఎంత లోతు వరకు తవ్వారో గుర్తించడం కష్టమేమీ కాదన్నారు. ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చి, చెరువును సురక్షితంగా మార్చాలని సూచించారు. రెండు మూడు రోజుల్లోగా చెరువును సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు వెల్లడించారు. ఇటీవల విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన కొమ్మారెడ్డి రాందేవ్, ఆయన తల్లి అరుణ, ఏడాది వయసున్న చిన్నారి మహాత్రు మృతి చెందడం పట్ల కూడా యార్లగడ్డ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ఈ ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపిందన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు హృదయవిదారకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ కూడా సంఘీభావం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇలాంటి విషాద ఘటనలు జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యార్లగడ్డ అన్నారు. కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో రాజకీయ కార్యక్రమాలను వాయిదా వేసి, బాధితుల బాధను పంచుకోవాలని సూచించారు. ముందుగా మనమంతా మనుషులమని, ఆ తర్వాతే రాజకీయ పార్టీలకు చెందినవారమని పేర్కొన్నారు. మానవత్వానికి ప్రాధాన్యమివ్వాలని అన్నారు. చిక్కవరం ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు న్యాయం జరగడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల సంఘాలకు స్థలాలు.









- ఐదు కుల సంఘాలకు 2.05 ఎకరాల భూమి కేటాయింపు.
- స్థలాల పత్రాలు పంపిణీ చేసిన మంత్రి సవిత.

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 13:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు స్థలాలు కేటాయించినట్లు మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమందేపల్లి ప్రాంతానికి చెందిన ఐదు కుల సంఘాల ప్రతినిధులకు స్థలాల కేటాయింపు పత్రాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కురుబ, వడ్డెర, వాల్మీకి, నాయి బ్రాహ్మణ, పద్మశాలి కుల సంఘాలకు భవన నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. కుల సంఘాల ప్రతినిధులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ స్థలాల పత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. కురుబ కుల సంఘానికి 70 సెంట్లు, వడ్డెర కుల సంఘానికి 30 సెంట్లు, వాల్మీకి కుల సంఘానికి 60 సెంట్లు, నాయి బ్రాహ్మణ కుల సంఘానికి 20 సెంట్లు, పద్మశాలి కుల సంఘానికి 25 సెంట్ల చొప్పున మొత్తం 2.05 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలాల్లో ఆయా కుల సంఘాల భవనాల నిర్మాణానికి అవకాశం కలగనుంది. ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మంత్రి సవితకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్‌కు చోటు దక్కేనా?



2027 వన్డే ప్రపంచకప్‌లో భారత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల భవిష్యత్తుపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధ్యక్షుడు మిథున్ మన్హాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. జట్టు ఎంపికలో వయసు కంటే ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. అయితే, తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని పేర్కొన్నారు. 2027 వన్డే ప్రపంచకప్ దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనుంది. ఈ మెగా టోర్నీలో భారత్ తరఫున ఎవరు బరిలోకి దిగుతారన్న అంశంపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా వయసు పెరుగుతున్న కోహ్లీ, రోహిత్ జట్టులో కొనసాగుతారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన మిథున్ మన్హాస్.. ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా నిర్ణయం తీసుకోదని, సెలెక్టర్లు, కోచ్‌లు ఆటగాళ్ల ప్రదర్శనను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారని వివరించినట్లు సమాచారం. ఆటగాడి వయసును మాత్రమే ప్రమాణంగా తీసుకోకుండా, అతడి ఫిట్‌నెస్, ఆటతీరు, జట్టుకు అందించే సహకారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించే సామర్థ్యం ఉన్నవారికి వయసు అడ్డంకి కాకూడదన్నది ఆయన వ్యాఖ్యల సారాంశం. భారత వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. కీలక మ్యాచ్‌ల్లో ఒత్తిడిని ఎదుర్కొన్న సీనియర్ ఆటగాళ్ల అనుభవం జట్టుకు బలాన్నిస్తుందని భావిస్తున్నారు.

అదే సమయంలో జస్‌ప్రీత్ బుమ్రా వంటి బౌలర్లు బౌలింగ్ విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ఆటగాళ్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తే ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీల్లో విజయావకాశాలు మెరుగుపడతాయని విశ్లేషించారు. మాజీ భారత క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కూడా 2027 ప్రపంచకప్ సన్నద్ధతపై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికా పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పరిస్థితుల్లో బౌలర్ల నాణ్యత కీలకంగా మారుతుందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ప్రత్యర్థి జట్లను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతో పాటు కీలక సమయాల్లో వికెట్లు తీయగల బౌలింగ్ విభాగం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్‌ను గెలవాలంటే భారత్ బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని కైఫ్ సూచించారు. పరుగులను అడ్డుకోవడం, కీలక క్యాచ్‌లను అందుకోవడం, ఒత్తిడిలో తప్పిదాలను తగ్గించుకోవడం విజయానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మొత్తంగా 2027 ప్రపంచకప్‌లో కోహ్లీ, రోహిత్ ఆడే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. వారి ప్రస్తుత ఫిట్‌నెస్, ప్రదర్శన, జట్టు అవసరాలను బట్టి ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తుది జట్టు కూర్పుపై అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ అంశంపై ఉత్కంఠ కొనసాగనుంది.

# ఆ విషయంలో జక్కన్న కంటే సుకుమార్ ఉత్తమంగా!

తెలుగు చలనచిత్ర పరిశ్రమను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడిగా రాజమౌళి స్థానం తిరుగులేనిది. తన ఊహాశక్తితో, విజువల్ వండర్స్‌తో -ఆర్ఆర్ఆర్- మూవీతో ఆస్కార్ వేదిక వరకు బాహుబలిలా జెండా పాతారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడిగా రాజమౌళి స్థానం తిరుగులేనిది. తన ఊహాశక్తితో, విజువల్ వండర్స్‌తో -ఆర్ఆర్ఆర్- మూవీతో ఆస్కార్ వేదిక వరకు బాహుబలిలా జెండా పాతారు. అయితే దర్శకుడిగా వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న రాజమౌళి సమర్పకుడిగా , ప్రొడ్యూసర్‌గా వస్తున్న సినిమాల విషయంలో మాత్రం అనుకున్న స్థాయిలో మ్యాజిక్ రిపీట్ చేయలేకపోతున్నారనే చర్చ సినీ వర్గాల్లో గట్టిగా నడుస్తోంది. తాజాగా ఆయన సమర్పణలో ఫహద్ ఫాసిల్ కథానాయకుడిగా రూపొందిన -డోంట్ ట్రబుల్ ది ట్రబుల్- సైతం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. గతాన్ని పరిశీలిస్తే రాజమౌళి సమర్పణ తోడైన చిత్రాల్లో -విశాఖ ఎక్స్‌ప్రెస్-, -రాజన్న-, -అందాల రాక్షసి-, -బ్రహ్మాస్త్ర- (తెలుగు వెర్షన్) వంటి సినిమాలున్నా? ఇవేవీ బాక్సాఫీస్ వద్ద పెద్ద సంచలనాలు నమోదు చేయలేకపోయాయి. రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ వల్ల ప్రారంభ వసూళ్లు లభించినా? కంటెంట్ పరంగా ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఇదే కోవలో సొంత బ్యానర్ -సుకుమార్ రైటింగ్స్- ద్వారా సినిమాలను నిర్మిస్తున్న మరో దిగ్గజ దర్శకుడు







సుకుమార్ మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో దూసుకుపోతున్నారు. సుకుమార్ నిర్మాతగానే కాకుండా శిష్యులకు, యువ దర్శకులకు అవకాశాలు ఇస్తూ కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. -కుమారి 21ఎఫ్- మొదలైన విజయయాత్ర -ఉప్పెన-, -విరూపాక్ష- వంటి భారీ బ్లాక్‌బస్టర్ల వరకు నిరాటంకంగా కొనసాగింది. స్క్రిప్ట్ ఎంపిక చేయడం, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడంలో సుకుమార్ తీసుకునే జాగ్రత్తలే ఆయన బ్యానర్‌ను సక్సెస్ రూట్‌లో ఉంచాయన్నది కాదనలేని నిజం. దర్శకుడిగా రాజమౌళి శిఖరాగ్రాన ఉన్నా? సమర్పకుడిగా.. నిర్మాతగా కంటెంట్ ఎంపిక, సక్సెస్ రేట్ విషయంలో మాత్రం జక్కన్న కంటే సుకుమారే మెరుగైన స్థానంలో ఉన్నార నడంలో సందేహం లేదు. ప్రత్యేకించి సుకుమార్ శిష్యులు గొప్ప దర్శకులుగా ఎదుగుతున్నారు. అతడి కాంపౌండ్ నుంచి వచ్చిన వారంతో సోంతంగా సినిమాలు చేస్తున్నారు. వాటికి సుకుమార్ ఏదో రూపంలో సహకారం అంది స్తున్నారు. కానీ ఇంత వరకూ రాజమౌళి స్కూల్ నుంచి బయటకు వచ్చి సక్సెస్ అయిన దర్శకులు లేరు. జక్కన్న వద్ద చాలా మంది పనిచేసారు. కానీ వాళ్లెవ్వరు సక్సెస్ అవ్వలేదు. తన అసిస్టెంట్..అసోసియేట్ దర్శకుల గురించి రాజమౌళి ఫోకస్డ్ గా చెప్పింది కూడా పెద్దగా లేదు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com